జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
బుధవారం 22 మే 2024 పేజీలు 8

భూతల్లిని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రతి సీజన్‌లోనూ రైతులకు కష్టాలు తప్పడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయకపోవడం, రవాణా సౌకర్యాన్ని సమకూర్చుకోకపోవడం వంటి సమస్యలకుతోడు అకాల వర్షాలతో అన్నదాతలు అలజడికి గురవుతున్నారు.





# ఆందోళనలో అన్నదాత



సిరిసిల్ల : భూతల్లిని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రతి సీజన్‌లోనూ రైతులకు కష్టాలు తప్పడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయకపోవడం, రవాణా సౌకర్యాన్ని సమకూర్చుకోకపోవడం వంటి సమస్యలకుతోడు అకాల వర్షాలతో అన్నదాతలు అలజడికి గురవుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చినా రైతులకు ఇంకా ఇబ్బందులు తప్పడం లేదు. వానాకాలం సీజన్ సాగుకు సన్నద్ధం కావాల్సిన రైతులు యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇటీవల అకాల వర్షాలు, వడగళ్ల వానలతో ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్న రైతులకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో మరింత ఆందోళనలు ఏర్పడ్డాయి. అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఈ పరిస్థితుల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని తరలించాలంటూ జిల్లాలోని పలు చోట్ల రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. వివిధ పార్టీల నాయకులు కూడా ధాన్యానికి బోనస్ ఇవ్వాలంటూ ఆందోళనలు, నిరసనలు తెలిపిన సందర్భాలు ఉన్నాయి. మరోవైపు తరుగు పేరిట రైతులకు కోతలు తప్పడం లేదు.

## జిల్లాలో 4.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ వెల్లడి
- ఇందల్వాయి కొనుగోలు కేంద్రం తనిఖీ
- చివరి ధాన్యం గింజను సైతం కొనుగోలు చేస్తామని స్పష్టీకరణ

4 లో..



# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

## నిర్వహించిన ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 21:** ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు దేశానికి ఎనలేని సేవ చేశారని,గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చారు అదేవిధంగా రాజీవ్ గాంధీ 19 అక్టోబర్ 1990న హైదరాబాద్‌లోని చార్మినార్ నుండి సద్భావన యాత్రను ప్రారంభించారు.గాంధీ సైన్స్, టెక్నాలజీ మరియు అనుబంధ పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతును పెంచారు మరియు టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలు, ముఖ్యంగా కంప్యూటర్లు, ఎయిర్‌లైన్స్, రక్షణ మరియు టెలికమ్యూనికేషన్‌లపై దిగుమతి కోటాలు, పన్నులు మరియు సుంకాలను తగ్గించారు. 1986లో, భారతదేశం అంతటా ఉన్నత విద్యా కార్యక్రమాలను ఆధునీకరించడానికి మరియు విస్తరించడానికి అతను జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించాడు . 1986లో, అతను జవహర్ నవోదయ విద్యాలయ వ్యవస్థను స్థాపించాడు అని ఆయన తెలిపారు.రాజీవ్ గాంధీ గారు వుంది వుంటే రామాలయ నిర్మాణం ఎప్పుడో పూర్తయ్యేది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి రామకృష్ణ,ఈసా,రేవతి,ప్రమోద్,కేశ రాజు,పోల ఉష,విజయ లక్ష్మి,విజయ రాణి, ముషు పటేల్,నిఖిల్,సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి

## ఎరువులు పురుగుల మందులు ఉచితంగా ఇవ్వాలి - ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి బాబన్న డిమాండ్

**సిరికొండ, మే 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించే దొడ్డు రకం, సన్నరకం వరి ధాన్యానికి కూడా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని,ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందజేయాలని, ఖరీఫ్ సీజన్లో ఏక కాలంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతులందరికీ బ్యాంకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు మినీ ట్రాక్టర్స్ 50 శాతం సబ్సిడీపై ఇచ్చుట మరియు దళిత, గిరిజన, సన్నకారు రైతులకు ఉచితంగా ఇచ్చుట అదే విధంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి బాబన్న డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్లో రైతులు వ్యవసాయ పనులు చేస్తూ, భూములను విత్తనం వేయడానికి సిద్ధం చేసినారు కానీ విత్తనాలు కేవలం జనుము,జీలగ ప్రభుత్వం పంపిణీ కి సిద్ధం చేసిందని,జనుము విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు 50 శాతం సబ్సిడీతో మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనలు,మినీ ట్రాక్టర్ సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రాబోయే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామి నాథన్



కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశంలో అనేక దశాబ్దాల కాలం నుండి సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను, ఎరువులు, విత్తనాలను, పురుగుల మందులను 40 శాతం ఇచ్చారు కానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే ప్రభుత్వం ప్రస్తుతం ఆ విషయాన్ని మరిచిపోయి రైతులను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా పంటల బీమా పథకాన్ని దాని ప్రీమియం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) సిరికొండ మండల కార్యదర్శి ఎం నారాయణ గౌడ్, జిల్లా నాయకుడు మల్కి లింబాద్రి, ఏఐపీకేఎ ఒఎస్ జిల్లా నాయకులు ఎం సాయరెడ్డి,ఎస్ కిషోర్,బాజన్న గారి సాయిలు,బాజన్న నవీన్, రెడ్డన్న, గ్యామా గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మందులు కల్తీ విత్తనాలను మార్కెట్లో అరికట్టాలి



**రెంజల్ ప్రజా జ్యోతి మే 21** : రాబోయే కరీఫ్ సీజన్లో రైతులను మోసం చేయకుండా ఉండేందుకు కల్తీ మందులు కల్తీ విత్తనాలను మార్కెట్లో రాకుండా ప్రభుత్వం అరికట్టాలని అఖిల భారతీయ ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగన్న, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి తాసిల్దార్ శ్రవణ్ కుమార్ కు ఇంటి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలని, కొత్త రుణాలను అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు క్వింటాలకు 500 బోనస్ లు ఇవ్వాలని, అలాగే వృద్ధాప్య పింఛన్ 4000 రూపాయలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇండస్థలను పంపించేసి ఇల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షులు పెద్దలు, కార్మిక సంఘం అధ్యక్షులు ఒడ్డెన్న, వ్యవసాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నసీర్, నాయకులు గోపాల్ ,పోశెట్టి, లక్ష్మణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవులకు, లేగ దూడలకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు



**రుద్రూర్, మే 21 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని గోశాలలో గల ఆవులకు, లేగ దూడలకు మంగళవారం ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. సుమారు 80 ఆవు, లేగ దూడలకు ఈ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డా. సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బచ్చు సుభాష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 23న సదస్సును జయప్రదం చేయండి

## టీయూడబ్ల్యూజే - జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెల్లడి




**నిజామాబాద్ అర్బన్ ప్రజల జ్యోతి మే 21:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టి యు డబ్ల్యు జె)నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న గురువారం ఉదయం 10.30 గంటలకు జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ చెప్పారు. మంగళవారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ.వచ్చే నెల జూన్ -18,19 తేదీల్లో ఖమ్మంలో జరిగే టియుడబ్ల్యూజె 3వ రాష్ట్ర మహాసభ ను పురస్కరించుకొని "ప్రజాస్వామ్యం - మీడియా" అంశంపై నిజామాబాదు నగరంలోని బస్వా గార్డెన్స్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐ జె యు) జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, విశిష్ట అతిధిగాప్రజాకవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డి హాజరవుతారని చెప్పారు. అతిధులుగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, టీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్,విరహత్ అలీ హాజరవుతారన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజి, కోశాధికారి సిరిగాద ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదారి సంజీవ్ రెడ్డి,జాతీయ కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అహ్మద్ అలీఖాన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రమోద్ గౌడ్ , ఎంఎ మాజిద్,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుంకరి రాజేష్, సంఘంకార్ ధనుంజయ్,అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కొక్కు రవికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి మందే మోహన్ తదతరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లోని మొక్కలను రక్షించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ జోషి**



**రుద్రూర్, మే 21 (ప్రజాజ్యోతి) :** నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ జోషి సూచించారు. మంగళవారం రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ జోషి, ఎంపీఓ సాయిలుతో కలిసి సందర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు పల్లె ప్రకృతి వనం, నర్సరీ, కంపోస్ట్ యార్డ్, పశువుల నీటి తొట్టె పనితీరును ఆయన పరిశీలించారు. మురికి కాలువల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు ఇతర వసతులపై ఆరా తీశారు. గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి వెంట డి ఎల్ పి ఓ సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ రాజా గౌడ్, రుద్రూర్ ఎంపీఓ సాయిలు, కార్యదర్శి రాధిక, కారోబార్ అశోక్ ఉన్నారు.

## ప్రత్యేక పాలనలో గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకం

**అర్మూర్ డిఎల్‌పిఓ శివ కృష్ణ**



**(నందిపేట్, ప్రజాజ్యోతి ):** ప్రత్యేక పాలనలో గ్రామ కార్యదర్శుల విధి ఎంతో కీలకమైనదాని అర్మూర్ డి ఎల్ పి ఓ శివ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నందిపేట్ మండల చిమ్రాజ్ పల్లి గ్రామంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దానిలో భాగంగా కాంపోస్ట్ షెడ్,పల్లె ప్రకృతి వనం, జీపీ రికార్డులు పరిశీలించారు. ఆ తర్వాత మండల కార్యలయం లో వివిధ గ్రామల కార్యదర్శులతొ సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాలలో గల సమస్యల పరిష్కారానికి పంచాయతి కార్యదర్శులకు పలు సూచనలు ఇచ్చారు. డియాల్పిఓ వెంట యంపిఓ కిరణ్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా సరస్వతి దేవి కళ్యాణం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 21 :** మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీ మహా సరస్వతి దేవి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.మంగళవారం ఉదయం 4 గంటలకు అమ్మవారి అభిషేకం నిర్వహించి,8 గంటలకు హెూమం జరిపారు.అనంతరం వేద మంత్రొచ్చరణాల మధ్య అమ్మవారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. మధ్యాహ్న సమయంలో అమ్మవారి ప్రసాదంగా మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జనార్దన్ పంతులు,కమ్మరి గోపాల్,వీడిసి అధ్యక్షులు నరేందర్,మాక్లూర్ సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లయ్యగారి రమణ రావు,ఎంపీటీసీ వెంకటేశ్వర రావు,అన్నబోయిన రాజేందర్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి సబ్సిడీలను రద్దుచేసి, బడా కార్పోరేట్లకు రాయితీలు ఇవ్వడము సిగ్గు సేటు సుల్తాన్ సాయిలు

**అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఉమ్మడి బోధన్ మండలం ప్రధాన కార్యదర్శి**




**బోధన్ మే 21(ప్రజా జ్యోతి ) :** నేడు ఖరీఫ్ సీజన్ లో పంటలు పండించడానికి రైతాంగం సమాయాత్తం అవుతున్నదని రైతాందానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులుమరియు యంత్ర పరికరాలను, మినీ ట్రాక్టర్లను 50 శాతం సబ్సిడీ పైన ఇవ్వాలంటూ ఈరోజు నిజామాబాద్ జిల్లా సాలూరు మండల కేంద్రంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు మాట్లాడుతూ దేశంలో దశాబ్దాల నుండి రైతాంగానికి సబ్సిడీల పైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మరియు యంత్ర పరికరాలను ఇస్తూ ఉంటే, నేటి పాలకులు వాటిని రద్దు చేసి, బడా కార్పోరేట్లకు పెద్ద మొత్తంలో రాయితీలను కల్పించడం సిగ్గు సేటు అని సుల్తాన్ సాయిలు తీవ్రంగా విమర్శించారు. ఇది దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రేనని మండిపడ్డారు. ఇప్పటికైనా అటువంటి చర్యలను మాని పేద,దళిత,గిరిజన, చిన్నా, సన్న కారు రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు యంత్ర పరికరాలను ఉచితంగా ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతందానికి 10వేల చొప్పున ఇస్తానని ఇప్పటికీ ఇవ్వలేదని ఎకరానికి 25 వేల కాడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటల ఫసల్ బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతుల పంటలకు కొనుగోలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్. గంగారాం, లచ్చారాం, లక్ష్మీబాయి, రాజన్న, సరస్వతి, లక్ష్మీ, గంగయ్య, లక్ష్మణ్, ఎం. రాజన్న, సంజీవ్, దత్తు, సాయిలు, యు. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 21:** మాక్లూర్ మండలం చిక్లీ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యానోత్సవం మంగళవారం గ్రామా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేద పండితుడు వద్యాల కృష్ణబాబు శర్మ ఉదయం 6 గంటల నుండి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్న సమయంలో స్వామి వారికీ కుంకుమర్చనలు నిర్వహించి, కన్నుల పండువగా కళ్యాణం నిర్వహించారు.అనంతరం స్వామి వారిని వేదమంత్రాలతో కల్యాణన్నీ నిర్వహించి పల్లకి సేవ గుడి ప్రాంగణంలో నిర్వహించి సాయంత్ర వేళలో స్వామి వారిని సతీసమేతంగా రథంతో ఊరేగింపు చేయడం జరిగింది.పలు గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారి సేవలో తరించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ ఓరికే దేవేందర్,వైస్ చైర్మన్ కారం నవీన్,గుడి మెంబర్లు,అజార్ నాగేశ్వర్ రావు ,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ముత్తెన్న,రాజశేఖర్ గంగాధ రాములు,ఎంపీటీసీ కారం సుజాత,మాజీ జడ్పీటీసీ గోపాల్ నగేష్, భక్తులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి దేవి కళ్యాణం



**మాక్లూర్,:** శ్రీ మహా సరస్వతి దేవి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.మంగళవారం ఉదయం 4 గంటలకు అమ్మవారి అభిషేకం నిర్వహించి,8 గంటలకు హెూమం జరిపారు.అనంతరం వేద మంత్రొచ్చరణాల మధ్య అమ్మవారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. మధ్యాహ్న సమయంలో అమ్మవారి ప్రసాదంగా మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జనార్దన్ పంతులు,కమ్మరి గోపాల్,వీడిసి అధ్యక్షులు నరేందర్,మాక్లూర్ సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లయ్యగారి రమణ రావు,ఎంపీటీసీ వెంకటేశ్వర రావు,అన్నబోయిన రాజేందర్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 4.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ వెల్లడి - ఇందల్వాయి కొనుగోలు కేంద్రం తనిఖీ**

**చివరి ధాన్యం గింజను సైతం కొనుగోలు చేస్తామని స్పష్టీకరణ**





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 21:** ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిజామాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 4.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేయడం జరిగిందని నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్ వెల్లడించారు. ఇంకనూ రైతుల వద్ద నుండి చివరి ధాన్యం గింజను సైతం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచుతూ, సంబంధిత అధికారులను సమాయత్తంగా ఉంచామని అన్నారు. మంగళవారం ఆయన అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ తో కలిసి ఇందల్వాయి లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు, రైతులకు ఏ మేరకు బిల్లుల చెల్లింపులు జరిగాయని అధికారులను ఆరా తీశారు. ఇందల్వాయి కేంద్రం ద్వారా 8691 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 8459 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ ఎంట్రీ పూర్తయ్యిందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రత్యేకాధికారి దృష్టికి తెచ్చారు. మిగతా కొనుగోళ్ళకు సంబంధించి కూడా వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి శరత్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే, రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. కాగా, కొనుగోలు కేంద్రానికి కొంత తక్కువ పరిమాణంలో ధాన్యం తెచ్చిన ఓ రైతు ప్రత్యేకాధికారిని కలిసి, గత మూడు రోజుల నుండి తన ధాన్యాన్ని తూకం వేయడం లేదని ఫిర్యాదు చేయడంతో కేంద్రం నిర్వాహకులపై స్పెషల్ ఆఫీసర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సదరు రైతు ధాన్యాన్ని సేకరించి, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. మిగతా రైతుల ధాన్యం సేకరణలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బందికి గురి కాకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని హితవు పలికారు. జిల్లాలో ఇంకనూ సుమారు 5500 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం నిల్వలు వచ్చే అవకాశాలు ఉన్నందున, ప్రస్తుతం కొనసాగుతున్న 25 కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి శరత్ ఆయా కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతాలైన పడిగెల్, డొంకేశ్వర్ వంటి చోట్ల వారి నాట్లు వేయడంలో ఆలస్యమైనందున ధాన్యం దిగుబడులు కొంత ఆలస్యంగా వస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అలాంటి ప్రాంతాలను మినహాయిస్తూ, మిగితా చోట్ల రెండుమూడు రోజులలో ధాన్యం సేకరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు తరలించాలని, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కాగా, జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు.

ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తహసీల్దార్, ఏ.ఓ, సొసైటీ కార్యదర్శితో పాటు సెంటర్ ఇంచార్జ్ లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, క్షేత్ర స్థాయిలో తాము కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

వీరి వెంట డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్ తదితరులు ఉన్నారు.

## ఏసీపీ ఉమామహేశ్వరరావు ఇంటిపై ఏసిబి దాడులు

**అవినీతి అక్రమాలతో భారీగా ఆస్తుల సేకరణ**

**50 లక్షల వరకు నగదు..పలు కీలక పత్రాలు స్వాధీనం**

**ఏకకాలంలో పలుచోట్ల ఏసిబి సోదాలు**

**హైదరాబాద్,మే21:** నగరంలోని పలుచోట్ల ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనకు సంబంధించిన పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. అత్యంత సంచలనం కలిగించిన సాహితీ ఇన్‌ఫ్రా కేసును ఉమామహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రత్యేక చీఫ్ అధికారిగా ఆయన ఉన్నారు. పెద్ద ఎత్తున సాహితీ సంస్థ మోసాలకు పాల్పడిన విషయం తెలిసిందే. సీసీఎస్ ఏసీపీ ఉమా మహేశ్వరరావు ఇంట్లో ఎనిమిది గంటలుగా ఏసీబీ సోదాలు కొనసాగాయి. గతంలో ఇబ్రహీంపట్నం ఏసీపీగా ఉన్న సమయంలో ఉమా మహేశ్వరరావుపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. భూ వివాదాల్లో తలదూర్చి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. సాహితీ ఇన్ ఫ్రా కేసులో నిందితులనుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. నిందితులకు సపోర్ట్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నాడని పలు ఫిర్యాదులు అందాయి. సోదాల్లో భాగంగా ఇప్పటికే పెద్ద మొత్తంలో నగదు, బంగారాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉమా మహేశ్వరరావు బ్యాంకు లాకర్లను అధికారులు గుర్తించారు. గతంలో బీజేపీ నేత చరణ్ చౌదరిని బెదిరించి , టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధకిషన్ రావు సహాయంతో రూ.30 లక్షలు నగదుని చరణ్ స్నేహితులు ద్వారా ఏసీపీ ఉమామహేశ్వరరావు నగదు బదిలీ చేయించుకున్నారు. ఏక కాలంలో ఎనిమిది చోట్ల..ఏపీ , తెలంగాణాలో ఏసీబీ సోదాలు కొనసాగాయి. సోదాల అనంతరంఏసీబీ అధికారులు పూర్తి వివరాలు వెల్లడించనున్నారు. ఆదాయానికి మించి పెద్ద ఎత్తున ఆస్తులను కూడబెట్టారని ఏసీబీకి ఉమామహేశ్వరరావుపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో నిఘా ఉంచిన ఏసీపీ అధికారులు ప్రస్తుతం సోదాలు కొనసాగించారు. ఈ సోదాలు కలకలం రేపుతున్నాయి.

సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు, ఆయన కూతురు ఇంట్లో ఏసీబీ నిర్వహిస్తున్న సోదాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది.

ఉమామహేశ్వరరావు ఇంట్లో సోదాలు నిర్వహిస్తుండగా.. ఎస్పీ గోనె సందీప్ రావుకు చెందిన డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. ఈ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. సందీప్ రావు డీసీపీగా పని చేస్తున్నారు. ఆయన ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రీ లాంచ్ పేరుతో వందల కోట్లు మోసం చేసిన సాహితి ఇన్ ఫ్రా రియల్ ఎస్టేట్ మోసం కేసును ఏసీపీ ఉమామహేశ్వరరావు విచారణ చేస్తున్నాయి. ఫ్రీలాంచింగ్ ఆఫర్లతో బాధితుల నుంచి భారీగా సొమ్ములను వసూలు చేసింది. సుమారుగా రూ.1800 కోట్ల వరకు ఈ సంస్థ మోసాలకు పాల్పడిందని సీసీఎస్ అధికారులు నిగ్గు తేల్చారు.



# ముమ్మరంగా సాగు పునాసకు సన్నద్ధం

- **మే 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం**
- **విత్తనాలు నాటేందుకు దుక్కులు దున్నుతున్న అన్నదాతలు**
- **ఆరుతడి పంటలపై ఆసక్తి.. ఎరువులను సిద్ధం చేసుకుంటున్న రైతులు**

**అక్కన్నపేట/గజ్వేల్ మే 21:** వానాకాలం ప్రారంభమవుతుండడంతో రైతులు పునాస సాగుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నుతున్నారు. కొందరు రైతులు కృత్తిక కార్తె విత్తనాలు వేశారు. ఈ సమయంలో విత్తనాలు వేస్తే వచ్చే వానాకాలంలో పంట ముందే చేతికొస్తుంది. అలాగే రెండో పంట సాగు చేసుకోవచ్చని కూడా కొందరు ముందే విత్తనాలు వేసేందుకు ఆసక్తి చూపుతారు. అలాగే మే 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతుల నమ్మకం. జిల్లాలో వరి పంటతో సాగు పత్తి, మొక్కజొన్న, కంది పంటలను వేస్తారు. జిల్లాలో సుమారు మూడు లక్షలకు పైగా ఎకరాల్లో పత్తిసాగయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న సాగు పంటల కోసం రైతులు భూమిని చదును చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో ముందస్తుగా వర్షాలు కురవడంతో అన్ని గ్రామాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పత్తి కట్టే తీసి కాల్చడం, భూమిలో కోడెరువు చల్లుకోవడం, ట్రాక్టర్లతో భూమిని చదును చేసుకునే పనులు జోరందుకున్నాయి. భూమి దున్నడానికి అనువైన సమయం కావడం వల్ల రైతులు ట్రాక్టర్లతో, ఎడ్లతో గొర్రు దున్నే పనులు చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం రైతులు పొలం పనుల్లో నిమగ్నమై వ్యవసాయ పనులు చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**ఆరుతడి పంటలపై ఆసక్తి**

హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్, బెజ్జంకి మండలాల్లో ఎక్కువగా రైతులు ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి చూపుతారు. మొక్కజొన్న, కంది, పచ్చజొన్న, నువ్వులు, బబ్బర, పెసరుతో పాటు ఇతర ఆరుతడి పంటలు సాగు చేస్తారు. వానాకాలం ప్రారంభం ముందే విత్తనాలు వేస్తే వారం, పది రోజులకు ఒకసారి వర్షం పడిన పంట చేతికి వస్తుంది. అక్కన్నపేట మండలంలో 80 వరకు గిరిజన తండాలు ఉండడం వారు ఎక్కువగా జొన్న రొట్టెలు తినేందుకు ఇష్టపడుతుండడంతో పచ్చజొన్నలు ఈ తండాల్లో అధికంగా పండిస్తారు.